నమస్తే తెలంగాణ
Telangana Today

నిపుణ

నమస్తే తెలంగాణ
కరీంనగర్, మంగళవారం 2 జూలై 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

జైనం అనేకాంతవాదం - బౌద్ధం మధ్యే మార్గం

(జూన్ 19 తరువాయి)

జైన విద్యా విధానం

- జైన అంటే భౌతిక సుఖాలపై నియంత్రణ పొంది మోక్షాన్ని పొందిన వారు.
- వీరిని హీరో, విజేత, జయించినవారు అంటారు
- వీరు భగవంతుడిని విశ్వసించరు. కానీ పునర్జన్మను, కర్మఫలాన్ని విశ్వసిస్తారు.
- జైన మత మూల పురుషుడు – రుషభనాథుడు
- ఇతన్ని మొదటి తీర్థంకరుడు అంటారు.
- తీర్థంకర అంటే తీరరానికి చేర్చేవాడు, త్రిరత్నాలను జయించినవాడు.

పార్శ్వనాథుడు

- చరిత్ర పురుషుడు 23వ తీర్థంకరుడు
- వర్ధమాన మహావీరుడు
- తండ్రి – సిద్దార్థుడు
- తల్లి – త్రిశాల
- సర్వజ్ఞుడు అనే బిరుదాంకితుడు, 24వ తీర్థంకరుడు

త్రిరత్నాలు

- సమ్యక్ దర్శనం (విశ్వాసం) , సమ్యక్ జ్ఞానం, సమ్యక్ చరితం (ప్రవర్తన)

పంచమహావ్రతాలు

1. సత్యం 2. అహింస
3. అస్తేయం (దొంగతనం చేయకూడదు)
4. అపరిగృహం (బంధాల నుంచి విముక్తి)
5. బ్రహ్మచర్యం (వర్ధమాన మహావీరుడు)

- ఈ 4 నియమాలను పార్శ్వనాథుడు ప్రతిపాదించగా ఐదవది వర్ధమాన మహావీరుడు ప్రతిపాదించాడు.

జ్ఞానం 5 భాగాలు

1. యతి 2. శ్రుతి
3. అవధి 4. కేవలం
5. మనః పర్యాయం

- మోక్ష సాధన వ్రతం – సల్లేఖన
- వీరి ముఖ్య సిద్ధాంతం – అనేకాంతవాదం
- విద్యాప్రారంభ వయస్సు – 5 సంవత్సరాలు
- విద్యా సంస్థలు – జైన ఆరామాలు, జైన విహారాలు
- ఉపాధ్యాయుడు – జైన సన్యాసి
- సన్యాసి – సంస్కృతి పరిరక్షకుడు
- సన్యాసిగా నియమించడానికి అనుభవం – 10 సంవత్సరాలు (పరివ్రాజక జీవితం)
- బోధనాభాష – ప్రాకృతం
- బోధనలోని నూతనాంశం – రసం (రసాయన శాస్త్రం)
- వీరు శ్వేతాంబరులు, దిగంబరులుగా విభజించబడ్డారు
- విద్యా లక్ష్యం – లోక కల్యాణం, పరలోక ప్రాప్తి
- పరలోకప్రాప్తి – సంవర, నిర్భర అనే దిశల్లో ఉంటుంది.

మహిళా విద్య

- బాలికలకు అవకాశాలు ఉన్నప్పటికి పరిణయం అనే కారణంతో మహిళలను విద్యకు దూరం చేశారు

బౌద్ధ విద్యా విధానం

- బౌద్ధ మతానికి మూల పురుషుడు – సిద్ధార్థుడు/గౌతముడు/బుద్ధుడు
- ఆసియాజ్యోతి అనే బిరుదు కలవారు.
- ఇతడి తల్లి మహామాయ, తండ్రి శుద్ధోదనుడు
- సిద్ధార్థుడు బుద్ధునిగా మారడానికి కారణం/ పరిస్థితులు
  1. శిశువు 2. రోగి
  3. వృద్ధుడు 4. కళేబరం
  5. సన్యాసి
- జ్ఞానం కోసం 29 సం.లో ఇంటిని విడిచిపెట్టడం – మహాభినిష్క్రమణ
- బౌద్ధ సిద్ధాంతానికి మరో పేరు – మధ్యే మార్గం
- బుద్ధుని మొదటి బోధనా ప్రాంతం – సారనాథ్
- మొదటి బోధన – ధర్మచక్ర పరివర్తన
- బుద్ధుడు తనువు చాలించడం – కుశి నగరంలో నిర్యాణం చెందాడు.
- బౌద్ధ విద్య ముఖ్య లక్ష్యం – 1. నిర్యాణం/ మోక్షం, 2. నిరాడంబర జీవితం
- బుద్ధుని బోధనలను శిష్యులు ప్రచారం చేయడం – సంగీతి

త్రిపీఠకాలు

1) వినయ పీఠిక (సంఘ జీవనం గురించి వివరించారు)
2) సుత్త పీఠిక (అనేక విషయాల గురించి వివరణలు, చర్చలు పొందుపరిచి ఉంటాయి)
3) అభిదమ్మ పీఠిక (దార్శనిక విజ్ఞానం – సైంటిఫిక్ నాలెడ్జ్ 7 పుస్తకాలుగా రూపొందించారు)

ఆర్య సూత్రాలు –4

1. దుఃఖం
2. దుఃఖాలకు కారణం ఉంది. అది 12 కారణాలుగా ఉంటుందని దాన్ని 'ప్రతీత్యసముత్పాద వాద సిద్ధాంతం' అని పేర్కొన్నారు.
3. దుఃఖాన్ని నివారించవచ్చు. దుఃఖ నివారణ మార్గం – అష్టాంగ మార్గం

అష్టాంగ మార్గం

1. సమ్యక్ దృష్టి 2. సమ్యక్ సంకల్పం
3. సమ్యక్ వాక్కు 4. సమ్యక్ కర్మం
5. సమ్యక్ జీవనం 6. సమ్యక్ వ్యాయామం
7. సమ్యక్ స్మృతి 8. సమ్యక్ సమాధి

- బోధన భాషలు – పాళీ, ప్రాకృతం, ఉన్నత విద్యను సంస్కృతంలో బోధించారు

విద్యా సంస్థలు

- బౌద్ధ ఆరామాలు, బౌద్ధ విహారాలు, మొనాస్టరీస్
- ఉపాధ్యాయులు – పదేళ్ల అనుభవమున్న సన్యాసి, ఏడేళ్ల అనుభవం ఉన్న ఆచార్య
- విద్య ప్రారంభ వయస్సు – ఎనిమిదేళ్లు
- విద్య ప్రారంభ ఉత్సవం – పబ్బజ్జ
- పబ్బజ్జ అంటే 'పాళీ' భాషలో ముందుకు వెళ్లడం
- విద్యార్థుల యూనిఫాం – పసుపు రంగు
- ప్రతి ఒక్కరిని నియత పాఠశాల విద్యకు ఆహ్వానించారు
- జంతుబలి నిషేధాన్ని ప్రకటించారు
- విద్యపై సమావేశాలు నిర్ణయించారు
- అవి 15 రోజులకు ఒకసారి అంటే పౌర్ణమి, అమావాస్య
- విద్య రెండు స్థాయిల్లో ఉండేది. కిందిస్థాయి, ఉన్నత స్థాయి
- కింది స్థాయి విద్యలో – చిత్రలేఖనం, నూలు వడకటం మొదలైనవి
- ఉన్నతస్థాయి విద్యలో – 7 సంవత్సరాలు వైద్య విద్య, న్యాయ శాస్త్రం, పారిశ్రామిక శిక్షణ మొదలైనవి
- అందరికి సైనిక శిక్షణ అందించేవారు.
- బోధనలో విజ్ఞానయాత్రలను చేర్చారు
- విద్య ముగింపు ఉత్సవం – ఉపసంపద
- బౌద్ధమతాన్ని మహాయానం, హీనయానంగా విభజించారు

ముఖ్య విద్యా సంస్థలు

1. నలంద
2. తక్షశిల – విద్య, న్యాయ కోర్సుల్లో ప్రాముఖ్యత
3. నాడియా 4. మిథిల
5. ఓదంతపురి 6. జగద్దల
7. నాగార్జున

- వేదకాలానికి గుర్తుగా కంచిలో ధర్మపీఠం వెలసింది.

మహిళా విద్య

- మహామాయ ప్రోత్సాహంతో ప్రారంభం
- మహిళ ఉపాధ్యాయులు – భిక్షుణి/ఉపాధ్యాయాస్
- విద్యార్థులు – సమనేరులు
- విద్యను అభ్యసించిన మహిళలు – విదూషి
- సిలోన్ ప్రాంతంలో బౌద్ధ మత వ్యాప్తికి కృషిచేసిన మహిళ – సంఘమిత్ర

మధ్యయుగం విద్య

మహ్మదీయ విద్యా విధానం

- 8వ శతాబ్దంలో తురుష్కుల దండయాత్ర ద్వారా మహ్మదీయులు భారతదేశంలోకి (దండయాత్ర) ప్రవేశించారు.
- ఇస్లాం మత స్థాపకుడు మహ్మద్ ప్రవక్త
- ఇస్లాం అంటే 'ఆత్మ సమర్పణ'
- మహ్మద్ ప్రవక్తను అనుసరించి 'బంగారం దానం చేయటం కంటే విద్యను దానం చేయడమే గొప్ప'
- మహ్మదీయుల నినాదం 'దేశభక్తుని ప్రాణం కంటే మేధావి కలంలోని సిరానే గొప్పది'
- మహ్మదీయుల పవిత్రగ్రంథం 'ఖురాన్'
- ఈ గ్రంథంలో సురాహి – ఇ– ఇక్రా అనే అధ్యాయంలో ఇల్మ్ అనే పదంలో విద్యను అభ్యసించిన వారు అల్లాకు ప్రీతి పాత్రులు
- ఖురాన్‌లోని భగవంతుని ఆజ్ఞలకు క్రియారూపమే సున్నా
- సున్నా – వ్యాఖ్యానం / explenation
- బోధనా భాషలు – అరబిక్, పర్షియన్, ఉర్దు
- ఉపాధ్యాయుడు – మౌల్వా

విద్యాసంస్థలు

1. మక్తాబ్ 2. మదర్సా
3. మదర్సా ఐలా

- విశ్వవిద్యాలయాలు లేవు
- విద్య ప్రారంభ వయస్సు (4, 4, 4)
- 4 సంవత్సరాల, 4 నెలల, 4 రోజులు
- విద్యాప్రారంభ ఉత్సవం – బాలురకు – బిస్మిల్లా, బాలికలకు – జార్ఫిఫానీ
- ఈ ఉత్సవ సమయంలో ఖురాన్‌లోని 55, 87 అధ్యాయంలోని ప్రవచనాలను పలికించేవారు
- పలకలేని పదాలను బిస్మిల్లా అని పలికించేవారు

ముక్తాబ్

- భారతీయ విద్యా సంస్థలకు నష్టం కలింగించింది – గజిని
- 1192లో మక్తాబ్‌ను ప్రారంభించిన వారు 'మహ్మద్ ఘోరి'
- మక్తాబ్ అంటే కుతుబ్ అనే అరబిక్‌లో రాయడం నేర్పించే స్థలం
- ఇక్కడ రోజూ ఖురాన్‌లోని ప్రార్థనా సంబంధ 30వ అధ్యాయం పలికించేవారు
- రాతకోసం శిక్షణ ఉండేది
- పహరాస్ అనే విధానంలో ఎక్కాలను ప్రాక్టీస్ చేసేవారు
- Taktis అనే కట్టె పుస్తకాలను వినియోగించేవారు

మదర్సా

- ఇల్–టుట్–మిష్ 'మదర్సా మ్యుజ్జీ' అనే పేరుతో ఢిల్లీలో మొదటి మదర్సాను స్థాపించారు
- ఇది దార్స్ అనే పదం నుంచి వచ్చింది. అంటే ఉపన్యాసం అని అర్థం
- మదర్సా అంటే అభ్యసించే స్థలం అని అర్థం
- మి/మద్రశా అనే హిబ్రూ పదంలో మత సంబంధ విషయాల అభ్యసనం అని అర్థం
- విద్య 2 స్థాయిల్లో ఉండేది
  1. విద్యా విషయాలు – తాబ్సి (వైద్య విద్య), రియాబి (విజ్ఞాన శాస్త్రం)
  2. మత సంబంధ విషయాలు అయిన ఇలాహి – ఆధ్యాత్మిక చర్చ మొదలైన అంశాలను బోధించేవారు

బోధనా పద్ధతులు

1. మానిటోరియల్ పద్ధతి
2. విశ్లేషణ, సంశ్లేషణ పద్ధతి
3. పర్యవేక్షణ/మానిటరింగ్

గుర్తించదగిన వ్యక్తులు

1. అక్బర్ 2. ఔరంగజేబు

1. **అక్బర్** – బోధన విధానాన్ని మార్చడానికి కృషి చేసిన వ్యక్తి
2. **ఔరంగజేబు** – మహ్మదీయులకు మాతృభాషలో అభ్యసన అవకాశాలు

- మహ్మదీయుల కాలంలో ఉన్నత ఉద్యోగాలు
  1. ఖాజీ – జడ్జి
  2. వాజిర్ – మినిస్టర్

శిక్ష – బహుమతులు

- బహుమతులుగా – సనార్ (సర్టిఫికెట్), టంషు అనే పతకం (మెడల్స్)
- వీరు డే స్కూల్స్ ప్రారంభించారు
- వీరు గ్రామాలపై దృష్టిని కేంద్రీకరించలేదు. వీధి బడి ప్రారంభం (స్ట్రీట్ స్కూల్స్)

మహిళా విద్య

- పరదా (PURDAH)
- ఇది ఉన్నత వర్ణ మహిళలకే సాధ్యం
- పేరొందిన మహిళలు
  1. గుల్బదన్ బేగం – హుమాయూన్ నామా గ్రంథ రచయిత
  2. రజియా సుల్తానా – మేధావి, యుద్ధ విద్యల్లో ప్రావీణ్యం
  3. నూర్జహాన్, ముంతాజ్ – సాహిత్యం, కళల్లో సుప్రసిద్ధులు

దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

బ్యాంకుల్లో 6128 పోస్టులు

దేశంలోని వివిధ బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న క్లర్క్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 6128
- **పోస్టులు:** క్లర్క్
- **అర్హతలు:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
- **ఎంపిక:** ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 21
- **వెబ్‌సైట్:** https://www.ibps.in

ఎన్ఆర్ఎంసీలో...

హైదరాబాద్ చెంగిచర్లలోని ఐసీఎంఆర్-నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ మీట్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 10
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అసోసియేట్, యంగ్ ప్రొఫెషనల్
- **ఎంపిక:** వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీ:** జూలై 15
- **వెబ్‌సైట్:** https://nrcmeat.icar.gov.in

సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్‌లో..

సీఎస్ఐఆర్-సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 19
- **పోస్టులు:** డ్రైవర్, టెక్నీషియన్
- **అర్హతలు, ఎంపిక తదితరాలు** వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **వెబ్‌సైట్:** https://www.cdri.res.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: జాగ్రఫీ, డీఎస్సీ : బయాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

సహాయ నిరాకరణ ఉద్యమాన్ని నిలిపివేసిన సంవత్సరం?

జూన్ 30 తరువాయి

22. కింది వాటిలో సరికానివి గుర్తించండి.
ఎ. ఈస్ట్ ఇండియా కంపెనీ ఆఫ్ బ్రిటన్, రాయల్ చార్టర్ ద్వారా మొదటి రాణి ఎలిజబెత్ నుంచి గుత్తాధికారాన్ని పొంది భారత్‌లో వర్తకం ప్రారంభించింది.
బి. పోర్చుగీస్, డచ్, బ్రిటిష్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ భారత్‌లో వలస పాలన ప్రారంభించాయి
సి. 1764లో ఆర్కాట్ నవాబ్ – అన్వరుద్దీన్ ఖాన్ పెద్ద సైన్యాన్ని తక్కువ సైన్యం గల ఫ్రెంచ్ వారు ఓడించడంతో యూరప్ వారు తమ సైనిక శక్తితో భారత్‌లో తాము తలచుకున్నది సాధించగలం అనే ధైర్యం వచ్చింది.
1) ఎ 2) బి
3) సి 4) బి, సి

23. కింది వాటిలో సరికానివి గుర్తించండి.
ఎ. 1857 తిరుగుబాటులో సిపాయిలు అంతా కలిసి ఎర్రకోటలో బందీగా ఉన్న బహదూర్‌షా జాఫర్‌ని విడిపించి అతన్నే భారత చక్రవర్తిగా ప్రకటించారు
బి. ఈ తిరుగుబాటులో సైనికులతో పాటు అవధ్ నవాబ్, మరాఠీ పీష్వా, నానాసాహెబ్ కూడా ఉన్నారు
సి. 1857 తిరుగుబాటులో హైదరాబాద్ రాష్ట్రంలో పోరాడిన విప్లవకారుల్లో తుర్రెబాజ్‌ఖాన్, మౌల్వీ అల్లాఉద్దీన్ కలిసి బ్రిటిష్ రెసిడెన్సీ మీద దాడి చేశారు
1) ఎ 2) ఎ, బి
3) సి 4) పైవేవీ కావు

24. జతపరచండి.

1. మంగళ్ పాండే తిరుగుబాటు	ఎ. 1857 ఏప్రిల్ 8
2. మీరట్ సమావేశం	బి. 1857 మే 10
3. మంగళ్‌పాండేని ఉరితీయడం	సి. 1857 మే 11
4. బహదూర్‌షా –2ను చక్రవర్తిగా ప్రకటించడం	డి. 1857 మార్చి 29

1) 1–డి, 2–బి, 3–ఎ, 4–సి 2) 1–డి, 2–బి, 3–సి, 4–ఎ
3) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి 4) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

25. కింది వాటిలో 1857 తిరుగుబాటుకు కారణం కానిది?
ఎ. ఎన్‌ఫీల్డ్ తుపాకుల వివాదం
బి. డల్హౌసీ రాజ్య సంక్రమణ సిద్ధాంతం
సి. ఆంగ్లేయుల ఆర్థిక దోపిడీ
డి. ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన ఆధునిక సమాచార, రవాణా వ్యవస్థలు
1) ఎ, బి 2) బి, సి
3) డి 4) ఎ, బి, సి

26. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. కారన్‌వాలిస్ గవర్నర్ జనరల్‌గా ఉన్న సమయంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ శాశ్వత శిస్తు నిర్ణయ ఒప్పందాన్ని 1793లో ప్రవేశపెట్టింది
బి. థామస్ మన్రో కలెక్టర్‌గా సీడెడ్ జిల్లాలకు నియమించిన తర్వాత రైత్వారీ పద్ధతిని ప్రవేశపెట్టారు
సి. బ్రిటిష్ సైనికుల నిర్వహణకు చెల్లించాల్సిన మొత్తాలను బాకీ పడినందుకు కుతుబ్‌షాహీ రాజులు బళ్లారి అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలను బ్రిటిష్ పరం చేశారు. వీటినే సీడెడ్ జిల్లాలు అంటారు.
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) సి

27. నదులపై బ్రిటిష్ నిర్మించిన ఆనకట్టలు, అవి పూర్తయిన సంవత్సరాలతో పోల్చండి.
1. ధవళేశ్వరం వద్ద గోదావరి నదిపై ఆనకట్ట ఎ. 1849
2. కృష్ణానదిపై విజయవాడ వద్ద ఆనకట్ట బి. 1854
3. కర్నూలు – కడప కాలువ సి. 1857
1) 1–ఎ, 2–బి, 3–సి
2) 1–సి, 2–బి, 3–ఎ
3) 1–ఎ, 2–సి, 3–బి
4) 1–సి, 2–ఎ, 3–బి

28. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ స్థాపనకు పూర్వం కొన్ని సంస్థలు స్థాపించారు. వాటిని స్థాపించిన కాలాలతో, వ్యక్తులను జతపరచండి.

1. ల్యాండ్ హోల్డర్స్ అసోసియేషన్ (1838)	ఎ. సురేంద్రనాథ్ బెనర్జీ, ఆనంద్ మోహన్ బోస్
2. బ్రిటిష్ ఇండియా అసోసియేషన్(1851)	బి. ద్వారకానాథ్ ఠాగూర్
3. ఈస్ట్‌ఇండియా అసోసియేషన్ (1866)	సి. దాదాభాయ్ నౌరోజీ
4. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ కలకత్తా(1876)	డి. దేవేంద్రనాథ్ ఠాగూర్

1) 1–బి, 2–డి, 3–సి, 4–ఎ 2) 1–డి, 2–బి, 3–సి, 4–ఎ
3) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ 4) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

29. కింది వాక్యాల్లో సరికానివి గుర్తించండి.
ఎ. 1855 డిసెంబర్‌లో బొంబాయిలో ఐఎన్‌సీ సమావేశంలో ఉమేష్ చంద్ర బెనర్జీ అధ్యక్షత వహించాడు. దీనిలో 72 మంది ప్రతినిధులు పాల్గొన్నారు
బి. కాంగ్రెస్ పార్టీ స్థాపనలో పదవీ విరమణ చేసిన బ్రిటిష్ అధికారి ఏవో హ్యూమ్స్ పాత్ర ప్రముఖమైనది
సి. కలకత్తాకి చెందిన కాదంబరి గంగూలి మొదటి మహిళా గ్రాడ్యుయేట్ ప్రతినిధి
డి. సివిల్ సర్వీస్ పరీక్షలు భారత్‌లో కూడా నిర్వహించాలని మితవాదుల కోరిక
1) ఎ 2) బి, సి
3) డి 4) పైవేవీకావు

30. ప్రజాస్వామిక పద్ధతుల్లో పనిచేసే ఐఎన్‌సీ పార్టీ తన కర్తవ్యాల దృష్ట్యా ప్రాధాన్యత క్రమం

1. మొదటి ప్రాధాన్యం	ఎ. దేశంలోని వివిధ ప్రాంతాల రాజకీయ కార్యకర్తలు అందరూ పాల్గొనే ఉమ్మడి రాజకీయ వేదిక లేదా కార్యక్రమం తయారు చేయడం
2. రెండో ప్రాధాన్యం	బి. భారత్‌లో ప్రజాస్వామిక భావనలు, పనివిధాన ప్రోత్సాహం
3. మూడో ప్రాధాన్యం	సి. దేశ ప్రజలందరిలో జాతీయత భావాన్ని కలిగించి, సమైక్యపరచడం

1) 1–ఎ, 2–బి, 3–సి 2) 1–సి, 2–బి, 3–ఎ
3) 1–సి, 2–ఎ, 3–బి 4) 1–బి, 2–ఎ, 3–సి

31. కింది ప్రవచనాలు పరిశీలించి సరైనది గుర్తించండి.
ప్రవచనం (ఎ) – మితవాదుల విధానం క్లుప్తంగా చెప్పాలంటే వారు విన్నపాలు, అర్జీలు, ఆందోళనలు అన్ని విధానాలు అవలంబించారు. కానీ ఎక్కువగా సఫలం కాలేకపోయారు
ప్రవచనం (బి) – మితవాదుల విధానాలు – భవిష్యత్‌లో భారత జాతీయోద్యమం బలోపేతం కావడంతో చాలా ముఖ్యపాత్ర పోషించింది
1) ప్రవచనం (ఎ) సరైనది, కానీ (బి) తప్పు
2) ప్రవచనం (బి) సరైనది, కానీ (ఎ) తప్పు
3) ప్రవచనం (ఎ), (బి) తప్పు.
ఒకదానితో ఒకటి సంబంధం లేదు
4) ప్రవచనం (ఎ), (బి) సరైనవే. ఒకదానితో ఒకటి సంబంధం ఉంది

32. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. 1903లో బెంగాల్‌ను తూర్పు, పశ్చిమ బెంగాల్‌గా విభజించాలని కర్జన్ చేసిన ప్రతిపాదన స్వదేశీ ఉద్యమాన్ని రగిల్చింది
బి. 1905లో బ్రిటిష్ ప్రభుత్వం బెంగాల్‌ను విభజించింది
సి. స్వదేశీ ఉద్యమ ఫలితంగా ప్రఫుల్లచంద్రరే బెంగాల్ కెమికల్ వర్క్స్, బొంబాయికి చెందిన జంషెడ్‌జీ టాటా బిహార్‌లో ఉక్కు పరిశ్రమలకు మంచి ఆదరణ లభించింది
డి. స్వదేశీ ఉద్యమ నాయకులు మితవాదుల ఉద్యమాన్ని భిక్షం అడుక్కోవడంగా పేర్కొన్నారు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, సి, డి 4) బి

33. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. ఐఎన్‌సీ నాయకుల మధ్య విభేదాల వల్ల 1907 సూరత్ సమావేశంలో కాంగ్రెస్ రెండుగా చీలింది. మళ్లీ లక్నో ఒప్పందం వల్ల ఐక్యమైనది.
బి. బెంగాల్ విభజింపబడిన 1905 అక్టోబర్ 16ను విషాద దినంగా పాటించారు
సి. 1915లో తిలక్ జైలు నుంచి వచ్చిన తర్వాత బంకించంద్ర చటర్జీతో కలిసి హోంరూల్ ఉద్యమం ప్రారంభించారు
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, బి, సి

34. గాంధీజీ చేసిన ఉద్యమాలను వాటి కాలాలతో జతపరచండి.

1. చంపారన్ ఆందోళన	ఎ. 1917
2. ఖేడ్ నిరసన, అహ్మదాబాద్ నూలు మిల్లు కార్మికుల సమ్మె	బి. 1942
3. సత్యాగ్రహం పిలుపు	సి. 1919
4. క్విట్ ఇండియా ఉద్యమం	డి. 1918

1) 1–ఎ, 2–డి, 3–సి, 4–బి 2) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
3) 1–ఎ, 2–సి, 3–డి, 4–బి 4) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి

35. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి?
ఎ. రౌలత్ చట్టం 1919ని గాంధీ, జిన్నాలు వ్యతిరేకించారు. 1919 ఏప్రిల్ 6న అహింసాత్మక హర్తాళ్ పాటించి, ప్రార్థన, గౌరవ భంగ దినం నిర్వహించాలని గాంధీ కోరడం
బి. 1919 ఏప్రిల్ 13 రాజస్థాన్‌లోని అమృత్‌సర్‌లో జలియన్‌వాలాబాగ్ మారణకాండలో సుమారు 400 మంది చనిపోయారు. రవీంద్రనాథ్‌ఠాగూర్ ఈ చర్యకు వ్యతిరేకంగా తన 'నైట్‌హుడ్'ని పరిత్యజించారు
సి. భారత్‌లో ఖిలాఫత్ ఉద్యమాన్ని మహ్మద్ అలీ, షౌకత్ అలీలు చేపట్టారు
1) ఎ, బి 2) బి
3) సి 4) ఎ, సి

36. జతపరచండి.
1. సహాయ నిరాకరణ ఉద్యమ నిలుపుదల ఎ. 1920
2. శాసనోల్లంఘన ఉద్యమ ప్రారంభం బి. 1930
3. ఆర్ ఎస్ ఎస్, కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాటు సి. 1930 మార్చి 12
4. ఉప్పు సత్యాగ్రహం డి. 1922
1) 1–డి, 2–బి, 3–ఎ, 4–సి
2) 1–డి, 2–ఎ, 3–బి, 4–సి
3) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
4) 1–డి, 2–సి, 3–ఎ, 4–బి

37. కింది వాక్యాల్లో సరికానివి గుర్తించండి.
ఎ. నెహ్రూ అధ్యక్షతన ఐఎన్‌సీ సమావేశం 1929లో లాహోర్‌లో జరిగింది. దీని లక్ష్యం 'సంపూర్ణ స్వరాజ్యం'
బి. ఉప్పు సత్యాగ్రహం 1930లో ప్రారంభమై 375 కిలోమీటర్ల దూరం 24 రోజుల్లో నడిచి 1930 ఏప్రిల్ 6న దండికి చేరుకొంది
సి. 1935 భారతప్రభుత్వ చట్టం వల్ల రాష్ట్రాల శాసనసభలకు 1937లో ఎన్నికలు నిర్వహించారు
1) ఎ 2) బి, సి
3) ఎ, బి, సి 4) పైవేవీకావు

38. కింది వాటిలో సరికానివి గుర్తించండి.
ఎ. రాస్ బిహారీ బోస్ ఏర్పాటు చేసిన ఐఎన్ఏని నేతాజీ బలపరిచాడు
బి. 1943 అక్టోబర్ 21న సింగపూర్‌లో ఆజాద్ హింద్ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేసింది
సి. 1944 మార్చి 18న ఛలో ఢిల్లీ నినాదంతో ఐఎన్ఏ బర్మా సరిహద్దులు దాటి భారత్‌లోకి ప్రవేశించింది
డి. 1945 ఆగస్టు 23న విమాన ప్రమాదంలో (బ్యాంకాక్ నుంచి టోక్యో) నేతాజీ మరణించాడు అని అంటారు
1) ఎ, బి 2) సి, డి
3) ఎ, బి, సి, డి 4) పైవేవీ కావు

డీఎస్సీ ప్రత్యేకం
సోషల్ – హిస్టరీ

జవాబులు

22.2	23.4	24.1	25.3
26.1	27.1	28.1	29.4
30.3	31.4	32.3	33.3
34.1	35.4	36.1	37.4
38.4			

మామిళ్ల కల్యాణ్ గౌడ్
ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్